క్లుప్తంగా

హుజూర్‌నగర్ వాసి నరేందర్‌కు డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న నరేందర్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన నారబోయిన నరేందర్ ఉస్మానియా యూనివర్సిటీ (జియోగ్రఫీ, జియో ఇన్ఫర్మాటిక్స్ డిపార్ట్‌మెంట్) నుంచి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ ఏవీ శశికళ పర్యవేక్షణలో ఆయన ఎన్నెస్పీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కింద పండించే పంటలు, దిగుబడి, భూసారాలు ఎలా ఉన్నాయనే అంశంపై రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ ఇమేజస్, జాగ్రఫికల్ టెక్నిక్స్‌తో తన సిద్ధాంత వ్యాసాన్ని పూర్తి చేసి యూనివర్సిటీకి అందించారు. దీంతో ఉస్మానియా యూనిర్సిటీ సైన్స్ కాలేజీ డీన్ ప్రొఫెసర్ బాలకిషన్ నరేందర్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ఆయనను అభినందించారు.

క్రీడా ప్రాంగణాలకు స్థలాలు పరిశీలన

అనంతగిరి : మండలంలోని ఖానాపురం, అమీనాబాద్, పాతగోల్‌తండా గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలకు, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శుక్రవారం తహసీల్దార్ సంతోష్‌కిరణ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 19 గ్రామాలు, మరో మూడు ఆవాస గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే 16 గ్రామాల్లో స్థలం కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, ఎంపీఓ జగదీష్, ఏపీఓ శ్రీనివాస్, ఆర్‌ఐ గిరిప్రసాద్, కార్యదర్శి అక్షయ్ తేజ ఉన్నారు.

ఓటమి విజయానికి తొలిమెట్టు

నడిగూడెం : ఓటమి విజయానికి తొలి మెట్టని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగండ్ల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, వల్లాపురం, సిరిపురం ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు చారి, అజీజ్, మధుసూదన్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ (క్యాంపు) ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ సైదా నాయక్‌తో కలిసి ప్రభుత్వం పంపిణీ చేసిన పదవ తరగతి అభ్యాస దీపికలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి భుజించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలను దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కోదాడరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలతో పాటు పలు చార్జీలు పెంచుతూ పేదప్రజలను నిలువునా దోచుకుంటున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, ఆర్టీసీ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచుతూ సాధారణ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని అన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలు చేసుకుంటూ డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు తగిన బుద్ధి చెబుతారన్నారు.

గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

కోదాడరూరల్ : ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గాయాలపాలైన గీతకార్మికులకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ కోరారు. మండల పరిధిలోని కాపుగల్లులో తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలైన కాసాని పుల్లయ్యను ఆయన శుక్రవారం పరామర్శించి మాట్లాడారు. గీత కార్పొరేషన్ నుంచి మెడికల్ ఖర్చుల నిమిత్తం రూ.15వేలు అందేవిధంగా చూడటంతో పాటు తనవంతు సహకరిస్తానన్నారు. టీఎఫ్‌టీ అధ్యక్షుడు కాసాని వీరబాబు, కా సాని సత్యనారాయణ, శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, నాగులు, వెంకయ్య ఉన్నారు.

వైభవంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని శుక్రవారం అర్చకులు విశేషంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, ప్రత్యేకార్చనలు జరిపించారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు అష్టోత్తర సహస్ర నామార్చన, కుంకుమార్చనలు చేపట్టారు. అదేవిధంగా ఎదుర్కోళ్ల మహోత్సవం, విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. ఆలయ అనువంశిక చైర్మన్ విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

పేదల కడుపు కొడుతున్న కేంద్రం



కోదాడ : ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



హుజూర్‌నగర్ : ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

కోదాడ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించేవరకు ఉద్యమిస్తామని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌లు అన్నారు. గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ శుక్రవారం కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టి, సామాన్యులపై మోయలేని భారం మోపుతుందన్నారు. బీజేపీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. సామాన్యులు నిత్యం వాడే గ్యాస్ సిలిండర్ ధరను గడిచిన ఐదు ఏళ్ల కాలంలో రూ. 5 వందల నుంచి రూ.1170 పెంచడం అన్యాయమన్నారు. ఇది పేదల కడుపు కొట్టడమేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితారెడ్డి, నాయకులు వెంపటి పద్మ, చందు నాగేశ్వరరావు, గడ్డం సూర్యారెడ్డి, చుండూరు వెంకటేశ్వరరావు, గింజుపల్లి రమేష్, యాతాకుల జ్యోతి, ఈదుల కృష్ణయ్య, కల్లూరి పద్మజ, ఇర్ల రోజారమణి, వెంకటరెడ్డి, సురేష్, లలిత, జ్యోతి, శిరీష, నిర్మల, భాగ్యమ్మ, నియోజకవర్గంలోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవన విధానం దెబ్బతీసేలా మోదీ పాలన : ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : కేంద్రంలోని నిరంకుశ బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. కేంద్రం వంట గ్యాస్ ధర పెంచడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రం గ్యాస్ ధర పెంచి పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపుతుందన్నారు. మోదీ నిరంకుశ పాలన పేదల జీవన విధానాన్ని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేకపోతే ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు డి.పద్మారాంరెడ్డి, మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రవి, వైస్ చైర్మన్‌లు జె.నాగేశ్వరరావు, శ్రీలత, జడ్పీటీసీ కె.సైదిరెడ్డి, ఎంపీపీలు సుజాత, పార్వతి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్ శ్రీధర్, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, ఐరుగు.పిచ్చయ్య, ప్రదీప్‌గౌడ్, కవిత, నగేష్, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



కోదాడలో నెత్తిమీద కట్టెల మోపుతో నిరసన తెలుపుతున్న ఎంపీపీ చింత కవితారెడ్డి

నేరేడుచర్ల : ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ప్రజా సంక్షేమం గురించి తెలియదని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. గ్యాస్ ధరల పెంపుపై నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్లలో ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేకసార్లు గ్యాస్ ధరలు పెంచి పేదలపై అదనపు భారాన్ని మోపిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు, అంజిరెడ్డి, కృష్ణానాయక్, అమర్‌నాథ్‌రెడ్డి, గోపిరెడ్డి, ఎంపీపీలు జ్యోతిభిక్షం, సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ నర్సయ్య, సైదిరెడ్డి, శైలజారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు జయబాబు, అర్చన, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీధర్, లక్ష్మమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మురళి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు తదితరులున్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

మునగాల : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరిచేలా వ్యవహరిస్తుందని, గ్యాస్ ధరను తక్షణమే ఉపసంహరించుకునేలా మోదీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని మండలంలోని రేపాలలో సర్పంచ్ పల్లి రమణ ఆధ్వర్యంలో గ్రామంలోని గాంధీ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లి రేణుక, బెజవాడ సీతారాములు, బత్తుల నర్సయ్య, మొగిలిచర్ల రమేష్, పల్లి సైదిరెడ్డి, మొగిలిచర్ల వెంకటేశ్వర్లు, రాఘవేందర్ పాల్గొన్నారు.



కోదాడలో వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తున్న మహిళలు



మునగాల : రేపాలలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నడిగూడెం : తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీరంగాపురం, వల్లాపురం గ్రామాలలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెట్పీటీసీ బాణాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యద్రయ్య, ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్, సర్పంచ్‌లు ఎల్.నాగేశ్వరరావు, వట్టికూటి చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మునగాల : మండలంలోని రేపాల శివారులో గల స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 9న నిర్వహించే స్వామివారి చక్రతీర్థం, దోపు కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన గ్రామ వెలుగు నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే పులిపంజా సాంఘిక నాటకం గోడపత్రికను శుక్రవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రేపాల గ్రామపెద్దలు పల్లి ఆదిరెడ్డి, బత్తుల శ్రీను, బెజవాడ సీతారాములు, రావు వీరారెడ్డి (చింటు), పాముల రాఘవేందర్, రాజబాబు, రామ్‌లాల్, శేఖర్, సైదులు పాల్గొన్నారు.



మునగాల : సాంఘిక నాటకం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. జీఓ నెంబర్ 58 కింద పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆర్డీఓ వెంకారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్‌రావు, డీఏఓ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ అప్పారావు, ఆర్‌ఐ షరీఫ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సన్మానం..

హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఎంపికైన నూతన పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే సైదిరెడ్డిని శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో దొంతగాని శ్రీనివాస్, ముడెం రామలింగారెడ్డి, నూతన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఆర్డీఓతో ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు

ఎమ్మెల్యే సైదిరెడ్డి పరామర్శ

పాలకవీడు : మండలంలోని యల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, లక్ష్మారెడ్డి, లక్ష్మీనారాయణ, శంభిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ నిరసనలు

నేరేడుచర్ల : రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకే గ్యాస్ ధరలపై నిరసన వ్యక్తం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు పార్తసబోయిన విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు, బస్సు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపి, ఇప్పుడు గ్యాస్ ధరలు పెరిగాయని కేంద్రంపై అబండాలు వేయడం సరికాదన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, పవన్, ప్రవీణ్, సతీష్ ఉన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నకేశ్వాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేక వైద్యాధికారి డాక్టర్.కల్యాణ్‌చక్రవర్తి, ఎంపీఓ ఎర్రలింగారెడ్డి, సర్పంచ్ పుల్లమ్మ, ఎంపీటీసీ రమాదేవి, డాక్టర్.అనీత, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి : కంటి వెలుగు పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బారెడ్డి రజితారెడ్డి కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని హనుమంతులగూడెంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బారెడ్డి సీతారామిరెడ్డి, వైద్య సిబ్బంది భాస్కర్, వైద్యులు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో కళ్లద్దాలు అందజేస్తున్న సర్పంచ్ అన్నెం శిరీష

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రంలో పేదల ఆరోగ్యమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి అన్నారు. మండలంలోని వేపలసింగారంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వార్డుసభ్యులు సాముల హరిలీల, అన్నెం కొండారెడ్డి, వరలక్ష్మి, రాంమోహన్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

క్రీడలపై నైపుణ్యం పెంచుకోవాలి

కోదాడరూరల్ : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడలపై నైపుణ్యం పెంచుకోవాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు, సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తొగర్రాయిలో వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో లిక్కి వెంకటయ్య, గుండపునేని ప్రభాకర్‌రావు, అమరబోయిన శ్రీను, పూసపాటి రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, సాయి, ఉపేంద్ర, గోపి, మహేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి నాయకులపై కేసులు ఎత్తివేయాలి

కోదాడ : ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులపై నాడు పెట్టిన కేసులని ఎత్తి వేయాలని ఉస్మానియా జేఏసీ విద్యార్థి నాయకుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ కోరారు. నాటి ఉద్యమంలో తనతో పాటు మరికొందరిపై పెట్టిన కేసును శుక్రవారం సికింద్రాబాద్ కోర్టు కొట్టి వేసిన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.

రేపాలలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



పూజాల్లో పాల్గొన్న భక్తులు

మునగాల : మండలంలోని రేపాల గ్రామ శివారులో గల స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం రాత్రి తొళక్కం కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రాత్రి అధ్యయనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పానుగోటి రంగా, ఆలయ అర్చకుడు రామకృష్ణాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

మెడికో ప్రీతికి నివాళి



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కోదాడఅర్బన్ : మెడికో ధర్మావత్ ప్రీతినాయక్ మృతిపై శుక్రవారం కోదాడలో బీజేపీ మహిళా మోర్చా కోదాడ పట్టణం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొటకొమ్ముల భాగ్యలక్ష్మి మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాల్ని అరికట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు, సీనియర్ నాయకులు యాదా రమేష్, నరేష్, వెంకటకృష్ణ, వినయ్, గణేష్, శంకర్‌రావు, నాగమల్లేశ్వరరావు, సూర్య, చిన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం నర్సింహాపురానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ -రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, పూలమ్మ పాల్గొన్నారు.

వెంచర్ ప్రహరీని కూల్చారని వాగ్వాదం

చిలుకూరు: వెంచర్ గోడను కూల్చారని మండల పరిధిలోని అంజనేయ టౌన్ షిప్‌లోని పలువురు ఇళ్ల యజమానులు శుక్రవారం అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వెంచర్ చుట్టు ఇళ్ల ఏర్పాటు చేసిన సమయంలో రక్షణగా గోడను నిర్మించుకున్నామని తెలిపారు. ఇప్పుడు పక్కన ఉన్న వెంచర్ వారు మా వెంచర్‌లో నుంచి దారి తీస్తున్నారని, దాని కోసం గోడను కూల్చివేస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. దీనికి చిలుకూరు మండల పరిషత్ అధికారులు వారికి మద్దతు తెలుపుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

వంటగ్యాస్ ధర పెంపుపై వామపక్షాల నిరసనలు

హుజూర్‌నగర్ : కార్పొరేట్ నష్టాలు పూడ్చేందుకే కేంద్ర ప్రభుత్వం పేదలపై భారం మోపుతోందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యల్లావుల రాములు ఆరోపించారు. శుక్రవారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లోని ఇందిరా సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై కట్టెల పొయ్యితో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు రాయితీ పన్నులు తగ్గించిన ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచేలా గ్యాస్ ధరలు పెంచిందన్నారు. సీపీఐ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీ నివాస్, సూర్యనారాయణ, వీరబాబు, పున్నయ్య, రమేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని చింతలపాలెంలో సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య, సీపీఐ నాయకులు ఉస్తెల సృజన, ఉస్తెల నారాయణరెడ్డి, చింతిరాల రవి, అంకరాజు, వెంకటరెడ్డి, శ్రీను, కొండ, కృష్ణ, పద్మ, సీతమ్మ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి

మునగాల : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డులో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం,షేక్ సైదా, డి.స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, బట్టు నాగయ్య, గుర్వయ్య, కృష్ణారెడ్డి, మంగయ్య పాల్గొన్నారు.

నడిగూడెం : గ్యాస్ సిలిండర్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బీరవల్లి సుధాకర్‌రెడ్డి, నాయకులు బొడ్డు లచ్చయ్య, మల్లేపల్లి కళ్యాణ్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, కన్నయ్య, అప్పయ్య, రాములు పాల్గొన్నారు.

గరిడేపల్లి : పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని గానుగబండ గ్రామంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కడియాల అప్పయ్య, జొన్నలగడ్డ తిరుపయ్య, ఈదసైదులు, తాళ్ల తిరుపతయ్య, నందిపాటి కాశయ్య, కోటయ్య, వంగ సైదులు, జానపాటి సైదులు, బుచ్చయ్య, నర్సింహారావు తదితరులున్నారు.



కోదాడలో రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు



గరిడేపల్లి : గానుగుబండలో..



నడిగూడెంలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

అబ్బిరెడ్డిగూడెంలో..

మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్ మాట్లాడారు. సీపీఎం నాయకులు ఉప్పలమ్మ, పెంటయ్య, నాగలి రాంబాబు, అహ్మద్, సాలమ్మ, సునీత, ఎల్లమ్మ, జోజి, రాము, అరవింద్ తదితరులున్నారు.

పేదల నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వం

నేరేడుచర్ల : గ్యాస్‌తో పాటు నిత్యావసర ధరలను పెంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు ఆరోపించారు. గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా శుక్రవారం నేరేడుచర్లలో చేపట్టిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, నాయకులు శ్రీను, ఉపేందర్, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, సుబ్రహ్మణ్యాచారి, సత్యవతి, లక్ష్మమ్మ, ప్రభావతి, భారతి తదితరులున్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

కోదాడఅర్బన్ : కేంద్రం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కోదాడలోని బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై సీపీఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ బ్యారెల్ ధర తగ్గినప్పటికి మన దేశంలో గ్యాస్ ధరలు పెరుగుతుండడం దారుణమన్నారు. సీపీఐ నాయకులు హనుమంతరావు, లతీఫ్, రాజు, ప్రసాద్, జయసుధ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



మఠంపల్లి : విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

మఠంపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా గల పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల విద్యాభివృద్ధికి కస్తూ రి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ అన్నారు. శుక్రవారం మఠంపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్నా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, మహేష్, నవీన్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు నరసింహారావు, అమలారాణి, వీరస్వామి, సీతారామిరెడ్డి, విజయలక్ష్మి, శంకర్‌నాయక్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి, రాయినిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరీయల్‌తో పాటు మాదిరి ప్రశ్న పత్రాలను ఎంఈఓ చత్రునాయక్ శుక్రవారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, మహేష్, నవీన్, ప్రధానోపాధ్యాయులు ఎం.సువర్ణ, కనకయ్య, ఉపాధ్యాయులు వీరబాబు, కృష్ణయ్య, చిన్నప్ప తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు 150 మందికి కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో శుక్రవారం స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లతీఫ్, ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, ఎలకపల్లి మహేష్, నవీన్, విజయ్‌కుమార్, ముడెం సైదిరెడ్డి, వీరబాబు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



బలిహరణ నిర్వహిస్తున్న గ్రామస్తులు

గరిడేపల్లి : మండలంలోని ఎల్‌బీనగర్‌లో శ్రీకోదండ రామస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం గణపతి పూజ, పుణ్యావచనం, గోపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించబోయే విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అలాగే బలిహరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేదమూర్తులు వెంకటరమణశాస్త్రి, సత్యనారాయణశాస్త్రి, కిశోర్‌శర్మ, కృష్ణశాస్త్రి గ్రామస్తులు ఉన్నారు.